షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 291  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 5 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/-   ఒంగోలు

VOLUME : 01 ISSUE : 291 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 5 September 2024 PAGES : 8 PRICE : 5/-







## అమరావతి మునిగిందన్న వాళ్లను

# పూడ్చిపెట్టాలి

- సీఎం చంద్రబాబు
- వరద సహాయక చర్యల్లో చంద్రబాబు ఫుల్ బిజీ
- వరదలపై ప్రజలను భయపెట్టేలా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం
- ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత లేదని వ్యాఖ్యలు
- ఇలాంటి వాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపు



**విజయవాడ:**

ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడలో వరద సహాయక చర్యల పర్యవేక్షణలో తలమునకలుగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీపై ధ్వజమెత్తారు. అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలని అన్నారు. వరదలపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తప్పుడు ప్రచారం చేస్తారా? ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పాటుపడుతుంటే రాక్షసుల్లా అడ్డుకుంటున్నారు... ప్రజలకు సేవ చేస్తూనే మరోవైపు రాక్షసులతో పోరాడుతున్నా... క్షమాపణ చెప్పేవరకు వాళ్లను విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. బుడమేరు గండ్లు ఇంకా పూడ్చాల్సి ఉందని చంద్రబాబు వెల్లడించారు. విజయవాడకు బుడమేరు ఓ సమస్యగా మారిందని అన్నారు. కృష్ణా నది కంటే బుడమేరుతోనే - మిగతా3లో



## వైసీపీ నేతల అరెస్ట్‌కు

# రంగం సిద్ధం

- ఇంటి నుంచి పరారైన మాజీ ఎంపీ నందిగం సురేశ్
- టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు
- వైసీపీ నేతలకు హైకోర్టులో ఎదురుదెబ్బ
- 2021 అక్టోబర్ లో టీడీపీ కార్యాలయంపై వైసీపీ దాడి
- కేసుపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం
- కేసులో నిందితులుగా దేవినేని అవినాశ్, నందిగం సురేశ్

**మంగళగిరి**

2021 అక్టోబర్ 19న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో దేవినేని అవినాశ్, మాజీ ఎంపీ నందిగం సురేశ్ తదితరులు నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో తమకు - మిగతా3లో



## బుడమేరుకు మళ్లీ వరద..

## లోకేష్‌కు చంద్రబాబు కీలక ఆదేశాలు

- బుడమేరు గండ్లను పూడ్చే కార్యక్రమాలను పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశం
- గండ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న లోకేశ్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న లోకేశ్

**విజయవాడ**

అకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, - మిగతా3లో

## తెలంగాణలో

# రేవంత్ రెడ్డి చేసేది కరెక్ట్


- హైడ్రాపై పవన్ కల్యాణ్ ప్రశంసలు
- హైడ్రా లాంటి వ్యవస్థ మంచిదే
- వరద రావడం లేదనే ఉద్దేశంతో తెలంగాణలోనే కాక ఏపీలో కూడా ఎంతో మంది పరివాహక ప్రాంతాలను ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారు
- ఎంతో మంది వ్యక్తులు ఎన్నో ఏళ్లుగా ఇలా ఆక్రమణలకు పాల్పడడం వల్లే ప్రస్తుతం వరదలు వస్తున్నాయి



**హైదరాబాద్**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా చేస్తున్న కూల్చివేత పట్ల పవన్ కల్యాణ్ ప్రశంసించారు. హైడ్రా లాంటి వ్యవస్థ మంచిదే అని, రేవంత్ రెడ్డి చేస్తున్న పని మంచిదే అని కొనియాడారు. వరద రావడం లేదనే ఉద్దేశంతో తెలంగాణలోనే కాక ఏపీలో కూడా ఎంతో మంది పరివాహక ప్రాంతాలను ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారని చెప్పారు. ఇందుకు ఒకరు కారణం కాదని.. ఎంతో మంది వ్యక్తులు ఎన్నో ఏళ్లుగా ఇలా ఆక్రమణలకు పాల్పడడం వల్లే ప్రస్తుతం వరదలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు."2014-19లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో వచ్చిన హుదూద్ తుపాను వేళ ముఖ్యమంత్రి చాలా సమర్థంగా వ్యవహరించారు. ఆ సమయంలో కూడా నేను - మిగతా3లో

## 'బుల్డోజర్' నడపాలంటే దమ్ముండాలి



- అల్లరి మూకలకు వత్తాసు పలికేవారు బుల్డోజర్ ముందు నిలవలేరు
- అఖిలేష్‌కు యూపీ సీఎం కౌంటర్
- బుల్డోజర్లకు మెదడు అవసరం లేదు, స్టీరింగ్ ఉంటే చాలు
- బుల్డోజర్‌ను హ్యాండిల్ చేసే ప్రతిబక్కరికీ ఆ సామర్థ్యం, సత్తా ఉండవు
- బుల్డోజర్‌ను నిర్వహించాలంటే హృదయం, మనసు రెండూ అవసరమని స్పష్టం

## బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి



- కొంప కొల్లేరు... బెజవాడ బుడమేరు: షర్మిల
- సింగ్ నగర్ లో వరద బాధితులను పరామర్శించిన షర్మిల
- వరదలకు బుడమేరే కారణమని వ్యాఖ్య
- హైడ్రా మాదిరి బుడమేరు ఆక్రమణలను తొలగించాలని సూచన

**విజయవాడ**

కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. బుధవారం ప్రకాశం బ్యారేజీని వైఎస్ షర్మిల పరిశీలించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీ వద్ద కావాలనే పడవలను వదిలారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకు బాధ్యులు ఎవరో గుర్తించి.. వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు. - మిగతా3లో

## 'ప్రభుత్వంపై బురద జల్లుతున్న జిడ్డు జగన్'

- గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి
- వరదలు పోటెత్తడంతో విజయవాడకు ఊహించని నష్టం జరిగింది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం కారణం తక్కువ నష్టం జరిగింది
- ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఇంటింటికి ఆహారం అందిస్తున్నాం



**అమరావతి**

ఎడ తెరపి లేకుండా కురిసిన బారీ వర్షాల కారణం వరదలు పోటెత్తడంతో విజయవాడకు ఊహించని నష్టం జరిగిందని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం కారణం తక్కువ నష్టం జరిగిందని తెలిపారు. బుధవారం అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి కె. పార్థసారథి మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఇంటింటికి ఆహారం అందిస్తున్నామని వివరించారు. - మిగతా3లో

# వైసీపీ నేతల అరెస్ట్‌కు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వీరు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వీరి పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకుంటామని... అప్పటివరకు (రెండు వారాల పాటు) తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును వీరు కోరారు. ఈ విన్నపాన్ని కూడా హైకోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో వీరిని అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమయింది. నందిగం సురేశ్ ను అరెస్ట్ చేసేందుకు కాసేపటి క్రితం పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారు. అయితే పోలీసులు వస్తున్న విషయాన్ని ముందుగానే తెలుసుకున్న సురేశ్... ఇంటి నుంచి పరారయ్యారు. దీంతో, ఆయన ఇంటి వద్ద నుంచి పోలీసులు వెనుదిరిగారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతలకు భారీ షాక్ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేతలకు నిరాశ ఎదురయింది. వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నందిగం సురేశ్ తదితరులు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరికి బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు తీర్పును వెలువరించింది. తాము సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునేంత వరకు... తమను రెండు వారాల పాటు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును వైసీపీ నేతలు కోరారు. అయితే, వీరి విన్నపాన్ని హైకోర్టు కొట్టివేసింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించింది.

2021 అక్టోబర్ 19న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసుపై దృష్టి సారించింది.

ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు క్రైమ్ నెంబర్ 650/2021గా కేసు నమోదు చేశారు. ఐపీసీ 147,148, 452, 427, 323, 324, 506, 326, 307, 450, 380, రెడ్‌విత్ 109, 120బీ, 149 తదితర సెక్షన్ల కింద కేసు నమోదయింది. మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. ఇప్పటి వరకు 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు పంపించారు.

# తెలంగాణలో రేవంత్ రెడ్డి చేసేది కరెక్ట్

-మొదటిపేజీ తరువాయి

రూ.50 లక్షల విరాళం ఇచ్చాను. నిన్న కూడా విజయవాడ వరదల కోసం రూ.కోటి సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇచ్చాను. బుడమేరు వాగు చుట్టుపక్కల దాదాపు 90 శాతం ఆక్రమణలు ఉన్నాయి. ఆ స్థలాల్లో ఇళ్లు కూడా నిర్మించేవారు. ఆ ఇళ్లకు కనీసం డ్రైనేజీ సౌకర్యం సరిగ్గా లేదు. హైదరాబాద్ లో కూడా ఈ మధ్య హైడ్రా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో, బఫర్ జోన్ పరిధుల్లో నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చేస్తున్నారు.

20 – 30 ఏళ్లుగా ఏ వరద లేదు కదా అనే ఉద్దేశంతో చాలా మంది చెరువు పరివాహక ప్రాంతాలను ఆక్రమించేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో లే అవుట్లు చేయడం అనేది కొన్ని ఏళు ్లగా జరుగుతూనే ఉంది. ఇదేదో ఒకరి పని కాదు. కానీ, గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తమ హాయాంలో ఎంతో కొంత చర్యలు తీసుకొని ఉండాల్సింది. ఇప్పుడు చంద్రబాబు ఆ వయసులో కూడా పొక్లెయిన్‌లు, పడవలు, బుల్డోజర్లు ఎక్కి చేరుకోలేని ప్రాంతాలకు సైతం చేరుకోవడం చాలా అభినందనీయం. అలాంటి వ్యక్తిని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ఒక్కసారి ఆయన పనిని గుర్తించి వైసీపీ నేతలు మాట్లాడాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**ఇప్పుడు అదే విజయవాడకు శాపంగా మారింది**

బుడమేరులోని 90 శాతం ఆక్రమణకు గురైందని, ఇదే ఇప్పుడు విజయవాడకు శాపంగా మారిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ వయస్సులో కూడా జేసీబీలు, ట్రాక్టర్లను ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో



పర్యటిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన బాగా పని చేస్తుంటే ప్రశంసించాల్సింది పోయి వైసీపీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు సహాయక చర్యల్లో పాల్గొని, ఆ తర్వాత విమర్శలు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. తాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకపోవడంపై పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. తాను ఆ ప్రాంతాలకు వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తాయన్నారు. అధికార యంత్రాంగంపై ఒత్తిడి ఉంటుందని చెప్పడం వల్ల తాను వెళ్లడం లేదన్నారు. తాను పర్యటించకపోవడంపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతలు తనతో వస్తానంటే తన కాన్వాయ్‌లోనే తీసుకు వెళ్తానన్నారు. అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలని వ్యాఖ్యానించారు. ఇది ఏ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రానికి చెందిన అంశమన్నారు. కాబట్టి వైసీపీ నేతలు సహాయం చేసిన తర్వాత మాట్లాడాలని హితవు పలికారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది కూడా పాల్గొంటుందన్నారు. 175 బృందాలు విజయవాడ పట్టణ ప్రాంతంలో పని చేస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావం లేని జిల్లాల నుంచి 900 మంది పారిశుద్ధ్య కార్మికులు వచ్చారన్నారు. వరదల కారణంగా ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లా దెబ్బతిన్నట్లు చెప్పారు. 26 ఎన్డీఆర్ఎఫ్, 24 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయన్నారు. నేవీ నుంచి 2, ఎయిర్ ఫోర్స్ నుంచి 4 హెలికాప్టర్ల ద్వారా ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

**ఈ వయసులో ఆయన బుల్డోజర్లు ఎక్కి లోతట్టు ప్రాంతాలకు వెళ్లడం ప్రశంసనీయం: పవన్ కల్యాణ్**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో వరద బాధితులను పరామర్శించేందుకు, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు లోతట్టు ప్రాంతాలకు జేసీబీ ఎక్కి వెళ్లడం తెలిసిందే. అయితే, వైసీపీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఎంతో క్లిష్ట పరిస్థితుల్లోనూ చంద్రబాబు సమర్థవంతంగా పాలనా యంత్రాంగాన్ని నడిపిస్తున్నారని కొనియాడారు. మామూలుగా చేరలేని ప్రాంతాలకు... ఈ వయసులోనూ గౌరవ ముఖ్యమంత్రి గారు బుల్డోజర్లు ఎక్కి, పొక్లెయినర్లు ఎక్కి, ట్రాక్టర్లు ఎక్కి వెళుతున్నారని కితాబిచ్చారు. దీన్ని అభినందించాల్సింది పోయి, విమర్శించడం సరికాదని, ఈ పద్ధతి మార్చుకోవాలని వైసీపీ నేతలకు పవన్ హితవు పలికారు. "వైసీపీ నాయకులకు నా విజ్ఞాపన, నా విన్నపం. ఇది విమర్శించేందుకు సమయం కాదు. ఇది మనందరి ఉమ్మడి సమస్య... రాష్ట్ర సమస్య ఇది. మీరు కూడా బయటికి వచ్చి, నడుం వంచి సహాయక చర్యల్లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పిలుపునిచ్చారు.

# బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

గతంలో ఈ తరహా ఘటనలు చోటు చేసుకున్నాయని చెబుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై విచారణ జరిపి ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా నదికి భారీగా వరద పోటెత్తడంతో.. ప్రకాశం బ్యారేజీ స్తంభాలు సైతం దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి ఎంతో ఘన చరిత్ర ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటిస్తూ ప్రజలకు ధైర్యం చెపుతుండటం మంచి విషయమని చెప్పారు. విజయవాడ వరదలకు బుడమేరే కారణమని అన్నారు.

కొంప కొల్లేరయిందని... బెజవాడ బుడమేరు అయిందని షర్మిల వ్యాఖ్యానించారు. బుడమేరు ద్వారా వచ్చే వరద నీరు కొల్లేరుకు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మరోసారి ఇలాంటి విపత్తు రాకుండా చూడాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉందని చెప్పారు. బుడమేరు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో హైడ్రా తరహాలో... బుడమేరు ఆక్రమణలను కూడా వెంటనే



తొలగించాలని అన్నారు. బుడమేరుకు రిటైనింగ్ వాల్ కట్టాలని సూచించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై షర్మిల మండిపడ్డారు. ఏపీ ఎంపీల మద్దతుతోనే పీఎం అయ్యాననే సంగతి మోదీ మర్చిపోయారని విమర్శించారు. మోదీ వెంటనే స్పందించి వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రతి ఇంటికి రూ. 1 లక్ష చొప్పున పరిహారం అందించాలని కోరారు.

అలాంటి బ్యారేజీ గేట్లు విరిగి పోయిన అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించకుంటే.. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు చోటు చేసుకునే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రకాశం బ్యారేజీ మరమ్మతు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు, బ్యారేజీలకు వార్షిక నిర్వహణ కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మండిపడ్డారు. కనీసం రాజశేఖరరెడ్డి హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను సైతం గత జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆ క్రమంలో పలు ప్రాజెక్టుల గేట్లు సైతం ఊడి.. నదులో తెలియాడాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులకు వార్షిక నిర్వహణ చేపట్టేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టాలన్నారు.

## 'ప్రభుత్వంపై బురద జల్లుతున్న జిడ్డు జగన్'

-మొదటిపేజీ తరువాయి

ప్రతి వార్డు సచివాలయానికి ఒక అధికారిని నియమించినట్లు తెలిపారు. 180 వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఇండ్లలోకి వచ్చిన బురదను తొలిగించేందుకు 100 ఫైర్ ఇంజన్లను వినిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం బారిన పడిన వారికి మందులు సైతం సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీల నుంచి 4 వేల మంది సిబ్బందిని శానిటేషన్ కోసం విజయవాడకు రప్పించినట్లు చెప్పారు. పెద్ద ఉపద్రవం వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. వారికి సహకారం అందించే ప్రయత్నం తాము చేస్తుంటే.. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం జిడ్డు జగన్ చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. వరద ముంపు కారణంగా చాలా ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఈ సందర్భంగా రైతాంగానికి మంత్రి కె. పార్థసారథి భరోసా ఇచ్చారు. వరద నీటి ముంపు వేళ.. ప్రజలకు టీడీపీ, జనసేన శ్రేణులు చేసిన సేవలను ఈ సందర్భంగా మంత్రి కె. పార్థసారథి కొనియాడారు. వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

విజయవాడకు తీవ్ర నష్టం అని తెలిపారు. బుడమేరు వాగును ఆక్రమించారని, 2019 నుంచి ఆక్రమణలు జరిగాయని చంద్రబాబు ఆరోపించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గాడిదలు కాసిందా? అంటూ మండిపడ్డారు. బుడమేరు ఆక్రమణలపై సర్వే చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం కుడి ప్రధాన కాల్వ గట్లను కూడా తవ్వేశారని తెలిపారు. వైసీపీ తప్పులకు అమాయకులు వేదనకు గురయ్యారని, ఓ వ్యక్తి అహంభావానికి ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. అందరికీ నాణ్యమైన ఆహారం అందజేస్తామని, ముంపు ప్రాంతాల్లో ఆహారంతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. 8 లక్షల వాటర్ బాటిల్స్ అందించామని చెప్పారు. కొన్ని చోట్ల మున్సిపల్ వాటర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. అధికారులందరూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వివరించారు. వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించారు. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఫోన్ లో మాట్లాడానని, వరద ప్రాంతాల్లో పర్యటించాలని కోరానని వెల్లడించారు. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని భావిస్తున్నామని వెల్లడించారు. కృష్ణా నదికి మరో 40 వేల క్యూసెక్కుల వరద వస్తే విజయవాడకు మరింత ప్రమాదం అని అన్నారు.

## తెలంగాణకు రూ.1 కోటి,
## ఏపీలోని 400 పంచాయతీలకు రూ.4 కోట్ల
## విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

**తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇస్తున్నట్లు చెప్పిన పవన్ కల్యాణ్**

**ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటి ప్రకటించిన ఏపీ డిప్యూటీ సీఎం**

**400 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున విరాళం**

తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు కోటి రూపాయలు ఇస్తానన్నారు. అలాగే ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు రూ.1 కోటి ఇస్తానని ప్రకటించారు. అలాగే ఏపీలోని 400 పంచాయతీలకు రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు మొత్తంగా రూ.6 కోట్లు ఇస్తున్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.

## బుడమేరుకు మళ్లీ వరద..
## లోకేష్‌కు చంద్రబాబు కీలక ఆదేశాలు..

-మొదటిపేజీ తరువాయి

ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ రోజు వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# గుడ్లవల్లేరుకు ఐటీ నిపుణులు

**విజయవాడ :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన అభూత కల్పనా? ఉద్దేశపూర్వకంగా సృష్టించిందా? ఆకతాయిలు అలా ప్రచారం చేశారా? దానికి రాజకీయ రంగు పులుముకుందా? ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం జరిగిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో దాదాపు 3,000 మంది చదువుకుంటున్నారు. బాలికల హాస్టల్లో వాష్ రూమ్లలో సీక్రెట్ కెమెరాలు అమర్చారు అన్నది ఒక ప్రచారం. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విద్యార్థులు రాత్రంతా ఆందోళన చేశారు. ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. జిల్లా కలెక్టర్, ఎస్పీ కాలేజీని సందర్శించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో నిందితులకు అవకాశం ఇవ్వొద్దని.. నిజా నిజాలు నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పటివరకు సీక్రెట్ కెమెరాల జాడలేదు. అనుమానిత విద్యార్థుల నుంచి కూడా ఎటువంటి ఆధారాలు దొరకలేదు. అదే సమయంలో వందలాది వీడియోలు బయటకు వెళ్లిపోయాయి అన్న ప్రచారానికి.. నిజం చేస్తూ ఒక్క ఆధారం కూడా దొరకలేదు. నిజంగా సీక్రెట్ కెమెరాలు పెట్టుంటే.. ఈపాటికే అవి తప్పకుండా బయటకు వచ్చేవి. కానీ అటువంటివి సోషల్ మీడియాలో సైతం కనిపించలేదు. అయితే కాలేజీ యాజమాన్యంతో పాటు నిందితులను ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తుందని వైసిపి సోషల్ మీడియాలో ఆరోపిస్తోంది. విపరీతంగా పోస్టులు పెడుతూ వైరల్ చేసింది. దీంతో అసలు ఏం జరిగిందనే దానిపై స్పష్టతనివ్వాల్సిన అవసరం పై ఏర్పడింది.అయితే ఈ ఘటనపై విద్యార్థినులలో ఒక రకమైన అనుమానం నెలకొంది. దానిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇది ఆ కాలేజీలో చదువుకున్న విద్యార్థినులందరి భవిష్యత్తుపై ప్రభావం చూపించే ఆరోపణ. ప్రభుత్వం చిన్న విషయంగా తీసుకోలేని పరిస్థితి. అందుకే జాతీయస్థాయి సైబర్ సెక్యూరిటీ నిపుణులను పిలిచి మరి అణువణువు శోధిస్తోంది. ఇటీవల సైబర్ సెక్యూరిటీ నిపుణులు కాలేజీని సందర్శించారు. ఫోన్ టవర్ల దగ్గర నుంచి వెళ్లిన మెసేజ్ లు, ఆ కాలేజీలో ఇంటర్నెట్ వాడిన ఫోన్ల కార్యకలాపాలు, ఎవరెవరు వీడియో రికార్డులు చేశారు? ఆ వీడియోలేమిటి అనే వివరాలను మొత్తం బయటకు తీశారు. సర్వర్ రూములో నిక్షిప్తమైన సమాచారాన్ని కూడా విశ్లేషించారు. మొత్తంగా ఆ కాలేజీ నుంచి ఫోన్ల ద్వారా జరిగిన ప్రతి వ్యవహారాలను విశ్లేషించారు.అక్కడితో దర్యాప్తు ఆగలేదు. వీడియోలు రికార్డు చేశారా? లేదా? అనే విషయాన్ని నిగ్గు తేల్చేందుకు మరో సాంకేతిక నిపుణుల బృందం ఢిల్లీ నుంచి వచ్చింది. వారు కూడా క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. సీక్రెట్ కెమెరాలు పెట్టగలిగారా? రికార్డు చేశారా? అనే అంశాలపై సాంకేతిక సమాచారాన్ని బయటకు తెస్తున్నారు.మరోవైపు సమాంతరంగా పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న పదిమంది విద్యార్థుల ఫోన్లు, లాప్ టాప్ లు సహా మొత్తం డిజిటల్ హిస్టరీని బయటకు తీసి విచారణ జరుపుతున్నారు.వాస్తవానికి ఇది రాజకీయ రంగు పులుముకుంది. ప్రధానంగా వైసీపీ సోషల్ మీడియా విద్యార్థుల్లో ఒక రకమైన అనుమానాలను పెంచింది. తల్లిదండ్రుల్లో కూడా ఒక రకమైన భయాన్ని సృష్టించింది. అందుకే ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అయితే ఇది అనవసర కల్పిత చర్య అని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.అందుకే సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ ఇటీవల స్పందించారు. ఇదంతా వైసిపి సృష్టించిన ఫేక్ అని ప్రకటించారు. సైబర్ నిపుణులు నివేదిక



తర్వాత ఈ ఘటన వెనుక ఏం జరిగిందనే దానిపై ప్రభుత్వం స్పష్టత నివ్వనుంది. ముఖ్యంగా విద్యార్థినులతో పాటు తల్లిదండ్రుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించనుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు 13 ట్రాక్టర్లు తరలింపు

### జండా ఊపి తరలించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటానికి వీలుగా జిల్లా నుంచి (తరువాయి 4లో...)



# విద్యుత్ పునరుద్ధరణలో ప్రకాశం ముందడుగు

### విద్యుత్ సిబ్బందికి అభినందనలు

### జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

విపత్తు ఎదైనా, ఎక్కడైనా విద్యుత్ పునరుద్ధరణలో ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ముందు ఉంటుంది అని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కెవిజి సత్యనారాయణ తెలిపారు. భారీ వర్షాలకు విజయవాడలోని లొట్టతు ప్రాంతాలు నీటమునిగాయన్నారు. ఆ ప్రాంతాలలో యుద్ధ ప్రాతాపదికన విద్యుత్ పునరుద్ధరణ కోసం విద్యుత్‌శాఖ మంత్రి, ఎపిసిపిడిసిఎల్ సీఎండీ ఆదేశాల మేరకు తమ నేతృత్వంలో 150 మంది (తరువాయి 4లో...)

# ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

### రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలపై

### ఆటో డ్రైవర్స్, యజమానులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ

### నిబంధనలు పాటించకుంటే ఆటోలను సీజ్

### ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసినా, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

### హెచ్చరించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు ఒంగోలు, సెప్టెంబర్ 4)




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలపై ఒంగోలు నగరంలోని ఆటో డ్రైవర్స్, యజమానులకు బుధవారం పోలీస్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అవగాహన కల్పించి వారికి పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్ల ట్రాఫిక్ పరమైన సమస్యలు, అదేవిధంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు వారి యొక్క సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై, కొత్త వాహన చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషిలో ఆత్మ గౌరవం ఉండాలని, ఆటో డ్రైవర్ల వృత్తిని జాగ్రత్తగా, గౌరవంగా నిర్వహించాలని, ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా చాలా వరకు ట్రాఫిక్ అవాంతరాలు ఉండవన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ , ట్రాఫిక్ రూల్స్ అవగాహనతో ఉండి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను , రోడ్డు ట్రాఫిక్ సంజ్ఞలను పాటించాలన్నారు. డ్రైవ్ చేసే ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, డ్రైవింగు లైసెన్సు, ఇన్సూరెన్సు, కాలుష్యం నియంత్రణకు పొల్యూషను ధృవ పత్రం తప్పనిసరిగా కల్గి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, అతి వేగంగా, ఓవర్ లోడుతో ఆటోలు నడపరాదన్నారు. ముఖ్య కూడళ్ళలో ఆటోలను అస్తవ్యస్తంగా నిలిపి ఇతర వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆటోలను పార్కింగ్ ఏరియాల్లో సక్రమంగా క్రమ పద్ధతిలో నిలుపుకోవాలన్నారు. ఆటోలకు నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, ప్రతి ఒక ఆటో విధిగా పోలీస్ ఐడెంటిఫికేషన్ నెంబర్ మరియు రేడియం స్టిక్కర్స్ కలిగి ఉండాలని, ఎవరైనా వస్తువులు ఆటోలో మర్చిపోతే వెంటనే స్థానిక పోలీసులకు అప్పగించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. రహదారి భద్రత మనందరి బాధ్యత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ అందరి యొక్క సహకారంతో ట్రాఫిక్ సమస్యలు, నేరాలు జరగకుండా చూడవచ్చుని, ఏవైనా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తులపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112/100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లతో జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ (తరువాయి 4లో...)



## వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి డాక్టర్

# డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పర్యటన

### ట్రాక్టర్ పై వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ

### బాధితులకు మంత్రి భరోసా

### ఆటోలో వెళ్లి గండిపడిన బుడమేరు కాలువ పరిశీలన

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 4)

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని, ఏ ఒక్కరు అధైర్యపడవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలు జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీల్లో మంత్రి పర్యటించారు. ట్రాక్టర్ పై వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ, బాధితులకు ఆహారం, నీళ్లు, పాలు అందుతున్నాయా లేదాఅని అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపించి ఓ అపార్ట్మెంట్లో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులను మంత్రి రక్షించారు. ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని, (తరువాయి 4లో...)







# విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు 13 ట్రాక్టర్లు తరలింపు







13 ట్రాక్టర్లను పంపినట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఒంగోలులోని ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ బుధవారం ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడి వాటిని వరద ప్రభావిత ప్రాంతాలకు పంపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వరద సహాయ కార్యక్రమాల కోసం జిల్లా నుంచి 50 ట్రాక్టర్లను పంపాలని కోరారని, ప్రస్తుతం 13 ట్రాక్టర్లు పంపుతున్నామని త్వరలో మిగిలిన ట్రాక్టర్లను కూడా పంపుతామని కలెక్టర్ తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పర్యటన





ఏ ఒక్కరి నుంచి ఆహారం అంద లేదనే ఫిర్యాదు రాకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాసులతో కలిసి గండి పడిన బుడమేరు కాలువను పరిశీలించారు. కారు వెళ్లేందుకు వీలుగా లేకపోవడంతో మంత్రి ఆటోలో వెళ్లి కాలువను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు.

# విద్యుత్ పునరుద్ధరణలో ప్రకాశం ముందడుగు









విద్యుత్ సిబ్బంది, కార్మికులను విజయవాడకి పంపించడం జరిగిందన్నారు. అలాగే 100 హైడ్రోజన్ బుల్బులు, 125 కెవి సామర్థ్యం కలిగిన 2 జనరేటర్లు విజయవాడకి పంపడం జరిగిందన్నారు. ప్రజలకి నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ అందిచడంలో ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ముందు ఉంటుందన్నారు. విశేషంగా కృషి చేసిన సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



# ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి





చేయించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, ట్రాఫిక్ ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.


# పరిష్కారానికి హామీ ఇచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)**

షేర్ హోల్డర్స్ అయిన 40% చెరుకు రైతులకు, పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వవలసిన 23 లక్షల గ్రాంటు, తాత్కాలిక వర్కర్ల పరిహారం కోసం ప్రజా ప్రభుత్వ నాయకులతో చర్చిస్తామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. కోవూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి 11 ఏళ్లు గడుస్తున్నా అప్పటికే 40 ఏళ్ల నుంచి పనిచేస్తున్న 232 కన్సాలిడేటెడ్ ఎన్ఎంఆర్ ఎంప్లాయిస్‌కి ఇస్తానన్న రూ.10లక్షల పరిహారం ఇప్పటికీ అందలేదని జనసేన కేంద్ర కార్యాలయం మంగళగిరి జనవాణిలో వచ్చిన అర్జీని పరిశీలించిన జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి నెల్లూరు జిల్లా కార్యాలయాన్ని సంప్రదించాలని తెలపగా ఈరోజు జనసేన కార్యాలయానికి వచ్చి జనసేన నాయకులు గునుకుల కిషోర్, మల్లికార్జున్ యాదవ్‌కు సమస్య గురించి వివరించారు. ఈ విషయమై పరిశీలించవలసిందిగ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మకి తెలపగా, తుఫాను కారణంగా తీరని నష్టం వాటిల్లి ఇబ్బందులు పడుతున్న ప్రజల సహాయార్థం కోటి రూపాయలు విరాళం ఇచ్చిన ప్రశాంతమ్మ మాట్లాడుతూ ఈ పది పదిహేను రోజులు వరదల్లో చిక్కుకున్న వారిని వారిని రక్షించడం, వారి సహాయక చర్యలు చేపట్టడం అక్కడ జీవన ప్రమాణాలు మెరుగుపరచడం పై దృష్టి సారిస్తామన్నారు. ఈ సమస్య ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని షేర్ హోల్డర్ అయిన రైతులకు, పర్మనెంట్ వర్కర్లకు,పార్ట్ టైమ్ వర్కర్లకు అందరికీ పరిహారం అందే విధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి పరిష్కారం మార్గాలను చూపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి పరిష్కారం ఇవ్వకుండానే షుగర్ ఫ్యాక్టరీని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మార్చాలని చూసినప్పుడు జనసేన పార్టీ వీరికి అండగా నిలబడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు తెలిపిందని గుర్తు చేస్తూ షేర్ హోల్డర్స్ అయిన 40% చెరుకు రైతులకు, పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తానన్న 23 లక్షల గ్రాంట్లు మరియు తాత్కాలిక వర్కర్ల యొక్క పరిహారం అందే విధంగా ప్రజా ప్రభుత్వ నాయకుల తో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్‌తో పాటు లీగల్ సెల్ జిల్లా ఇన్‌చార్జి చదరవాడ రాజేష్, లీగల్ కమిటీ సభ్యురాలు సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 4)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం రెండో రోజు విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరద సహాయక చర్యలలో భాగంగా బాధితులకు పాలు, నీళ్లు, అల్పాహారం, బిస్కెట్లు అందజేశారు. మధ్యాహ్నం సాయంత్రం భోజనాలు అందజేయడం జరుగుతుందని. ఎవరు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. చిన్న పిల్లలకు పాలు సైతం అందజేస్తామని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడుతో కలిసి ఆయన చిట్టి నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాక్టర్ నడుపుతూ వరద బాధితులను పరామర్శించారు. ఎవరు అధైర్య పడవద్దని సాధారణ స్థితి వచ్చేంత వరకు ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇక్కడే ఉంటూ మీ యోగ క్షేమాలు చూసే బాధ్యత తమదని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందజేస్తున్న సహాయక కార్యక్రమాల గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు.

# విజయవాడ వెళ్లి వరద బాధితులకు చెన్నారెడ్డి తన వంతు సాయం

**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 4)**

సాటి మనిషికి సాయం చేయాలనే మానవతా దృక్పథంతో విజయవాడ వరద బాధితులకు తన వంతుగా జంగంగుంట్ల గ్రామ నివాసి, కంభం మండలం వైయస్సార్ సీపీ నాయకులు-కంభం మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమిలిదిన్నే చెన్నారెడ్డి సహాయం చేశారు.



# వినాయకుడి విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి

గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్




**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)**

గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైనా వారి వార్డుల్లో, బజారులలో గ్రామాలలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ సురేష్ అన్నారు. వినాయక మంటపం ఏర్పాటుకు ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్‌వోసీ) పత్రం పొంది ప్రజలు సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండగ జరుపుకోవాలని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ప్రజలకు పత్రికా ప్రకటనలో ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కందుల సుజాత



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)**

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కందుల సుజాత ఎంపికయ్యింది. గురువారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో జరిగే గురుపూజోత్సవంలో ఆమె అవార్డు అందుకోనుంది. వివరాల్లోకి వెళితే మన ఆరోగ్యం మన చేతుల్లో, మంచి అలవాట్లు-పుస్తక పఠనం, మంచి జీవన విధానంలో భక్తి పాత్ర అనే అంశాలలో గత రెండేళ్ల కాలంలో మార్కాపురం రేడియో స్టేషన్‌లో ప్రోగ్రాం ఇచ్చింది. మండలం లోని కుంచేపల్లి, తుమ్మగుంట పాఠశాలలు, పొదిలి బాలూరు ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఉత్తమ ఉపాధ్యాయులుగా బహుమతి సాధించారు. ప్రస్తుతం కొనకనమిట్ల మండలం సిద్దవరం ఏపి పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా పనిచేస్తున్న ఆమె ఉత్తమ అవార్డు అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోబోతున్న సుజాతను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# సీజనల్ వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఎమ్మెల్యే జూలకంటి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 4)**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో, వార్డులలో పర్యటిస్తున్నారని ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనల ప్రకారం జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలన్నారు. గ్రామాలలో, వార్డులలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించినట్లు ఆయన తెలిపారు. దోమల నివారణకు పాగింగ్ ఉధృతం చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఎమ్మెల్యే జూలకంటి సూచించారు.

# కాలం చెల్లిన కరెంటు స్తంభాలను, వైర్లను మార్చి ప్రమాదాలు నివారించాలి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 4)**

పామూరు పట్టణంలో కాలం చెల్లిన కరెంటు స్తంభాలను, వైర్లను మార్చి ప్రమాదాలను నివారించాలని కోరుతూ పామూరు ఏఈ జిలాన్‌కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ పామూరు పట్టణంలో పాత స్తంభాలను మార్చి వేలాడుతున్న కరెంటు తీగలను మార్చాలని కరెక్టు స్తంభాలు తీగలు పడిపోతున్నాయని, ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తవి లైన్ వేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఈ జిలాని మాట్లాడుతూ సమస్యలు లేకుండా ఇలాంటి ప్రదేశంలో గుర్తించి కొత్తవి బిగించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మెంబర్ షేక్ ఇస్మాయిల్ షేక్ ఆల్లా బాక్స్, కే శంకర్ ,సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వలన ప్రజలు ఇబ్బందులు పడకూడదు

### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

ఒంగోలులో ఈ నెల 5, 6తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే భారీ వర్షాల కారణంగా విజయవాడ అతలాకుతలమైన నేపథ్యంలో ఒంగోలులో అలాంటి పరిస్థితులు నెలకొనకుండా ఉండేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ముందస్తుగానే యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు. అందుకు తగ్గట్టుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడా నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వర్షాల కారణంగా దోమలు వ్యాప్తి చెందకుండా అన్ని ప్రాంతాల్లో రోజు మార్చి రోజు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నందున ప్రతి డివిజన్‌లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని దామచర్ల ఆదేశించారు. ఒంగోలు నగర పాలక సంస్థను ప్రక్షాళన చేయనున్నట్లు దామచర్ల వెల్లడించారు. ఎవరు పని చేస్తున్నారో, ఎవరు పనిచేయడం లేదో తాను స్వయంగా మానిటరింగ్ చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. మీకు ఎవరికైనా ఇబ్బంది ఉంటే పక్కకు వెళ్ళండి, అందుకు నేను రికమెండ్ చేస్తానని దామచర్ల తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు మంత్రి శ్రీనివాసరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇంచార్జి డీఎంహెచ్ఓ పద్మజ, మంత్రి శ్రీనివాసరావు,కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, కార్పొరేటర్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి 'పెద్ద మనసు' వరద బాధితులకు రూ.50 లక్షలు విరాళం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)

నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి తన పెద్ద మనసు చాటుకున్నారు. భారీ వర్షాలతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సహాయర్థం రూ.50 లక్షలు అందచేస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఈ సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.25 లక్షలు, తెలంగాణ రాష్ట్రానికి రూ.25 లక్షల వంతున మొత్తం రూ.50 లక్షలు ప్రకటించారు. వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను ప్రతి ఒక్కరు ఉదారంగా ఆదుకోవాలని, తమ వంతుగా ఈ మొత్తాన్ని అందచేస్తున్నట్టు తెలిపారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రకృతి ప్రకోపానికి ఇబ్బంది పడిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు వైస్సార్సీపీ శ్రేణులు, అందరు సమిష్టి కృషి చేద్దామని పేర్కొన్నారు.

# బీజేపీ సభ్యత్వం కోసం పోటీ

## బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఒంగోలులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి బీజేపీ సభ్యత్వం పొందటానికి పెద్ద ఎత్తున వచ్చారంటే నరేంద్ర మోడీ పరిపాలన పైన ఎంత విశ్వాసంగా ఉన్నారో చాలా స్పష్టముగా తెలుస్తుందన్నారు. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో. 1980 ఏప్రిల్ 6 నఆవిర్భవించిన బిజెపి 2014 వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కోవటం జరిగిందన్నారు. రెండు సీట్లు నుండి 303 సీట్ల వరకు గెలవ గలిగాము అంటే క్రమ శిక్షణ కల్గిన కార్యకర్తల కృషి, పట్టుదల, అంకితభావం కారణమన్నారు. దేశం కోసం .ధర్మము కోసం, నమ్మిన సిద్ధాంతము కోసం పని చేసే ఏకైక పార్టీ బిజెపి అని ఒక్క బిజెపి లో మాత్రమే ఒక సామాన్య కార్యకర్త కూడా గొప్ప నాయకుడౌతాడని దానికి ఉదాహరణే ఒక చాయ్ అమ్మే కుటుంబం నుంచి నరేంద్ర మోడీ అన్నారు. ఈ రోజు మూడో సారి ప్రధాన మంత్రి గా నియమించటం ఒక్క బిజెపిలో మాత్రమే జరుగుతుందన్నారు. దళిత. గిరిజనులైన రాంనాథ్ కొవింద్, ద్రౌపది ముర్మ్ లాంటి వ్యక్తులను దేశములో అత్యున్నతమైన పదవులైన రాష్ట్ర పతులను చేసిన ఘనత ఒక్క బిజెపి లో మాత్రమే జరుగుతుంది అని. భారతీయ జనతా పార్టీ పటిష్టముగా ఉంటేనే దేశ ప్రజలు సురక్షితముగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మంది బిజెపి సభ్యత్వం తీసుకుంటారని ఆశాభావాన్ని వ్యక్త పరుస్తూ ప్రతి ఒక్కరూ 8800002024 కు మిస్డ్ కాల్ చేసి బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచము లోనే ఎక్కువ మంది సభ్యులు కలిగిన ఏకైక అతి పెద్ద రాజకీయ పార్టీ బిజెపి అన్నారు. బిజెపి అంటే కుటుంబ కుల పార్టీ కాదని ఈ పార్టీ లో ఉన్నవారికి దేశము ఫస్ట్ పార్టీ నెక్స్ట్ తరువాతనే కుటుంబము అనుచెప్పే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంల బిజెపి 3 వ మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్, సభ్యత్వ ప్రముఖ్ రాయపాటి అజయ్ డాక్టర్ కొమ్మి నరసింహారావు, శివాజీ యాదవ్, బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ పీవీ కృష్ణా రెడ్డి,బొద్దులూరి ఆంజనేయులు, ఈదర మోహన్, కావూరి వాసు, సీతారామయ్య, గుఱ్ఱం సత్యనారాయణ కాట్రగడ్డ శ్రీనివాసరావు. కాటా రాధా కృష్ణ మూర్తి, అమర సింహ, సంజీవ్ కుమార్ యాదవ్, పెట్లూరు ప్రసాద్, రాజశేఖర్‌కు లారు రవి యాదవ్, పాలపర్తి కమలాకర్. శివ, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 4)

ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో వరద తాకిడికి గురై ప్రజలకు తాగునీరు ఆహార అందక ఇబ్బంది పడుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీట మునిగిన వరద ప్రభావిత ప్రాంతాల్లో చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ కలిసి పర్యటించడం జరిగింది. సహాయక చర్యల్లో భాగంగా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి జక్కంపూడి పంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీలోని ప్రజలు అవసరాలు తీర్చేందుకు స్థానిక నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## వరద బాధితులకు చీమకుర్తి ఎస్ఎఫ్ఐ కమిటీ విరాళాల సేకరణ



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 4)

భారీ వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలిచేందుకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చీమకుర్తి లోని విద్యార్థుల వద్ద నుంచి విరాళాలు సేకరించి విజయవాడ కేంద్రంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వం సేవా సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆహారం తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. బాధితులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకుంటున్నారు. ఇటువంటి కష్ట కాలాల్లో విద్యార్థులు బాధితులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేవరాజు మాట్లాడుతూ ఈ విరాళాల కార్యక్రంలో విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది అని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మాత్రమే గాక ఇలాంటి అత్యవసర సమయంలో కూడా ఆపదలో ఉన్న ప్రజలకి సహాయం అందించే విషయంలో కూడా ఎప్పుడు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎస్కే నాగుల్ మీరా, బి జగదీష్, శ్రీకాంత్, నవజీవన్ పాల్గొన్నారు.

# తిరుపతి నగరానికి తలమానికంగా రైల్వే స్టేషన్

## తిరుపతి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ గురుమూర్తి

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, సెప్టెంబర్ 4)

తిరుపతి ఎంపి డాక్టర్. మద్దిల గురుమూర్తి నేడు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. రైల్వే స్టేషన్ డైరెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు స్టేషన్ నిర్మాణ పనుల గురించి ఎంపీకి వివరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టేషన్ నిర్మాణాల పురోగతి, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల గురించి రైల్వే ఇంజనీరింగ్ విభాగం వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ద్వారా సంవత్సరానికి సుమారు 6 కోట్ల మంది ప్రయాణిస్తున్నారని, వారందరికీ అనుకూలంగా ఉండే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం నిధులు సాధించామని గత ప్రభుత్వ హయాంలోనే పనులు మొదలయ్యాయని అన్నారు. ఈ రైల్వే స్టేషన్ నిర్మాణం తిరుపతి నగరానికి తలమానికం అని అన్నారు. సిఆర్ఎస్ లెవెల్ క్రాసింగ్ 109 వద్ద నిర్మించ తలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే మొదలయ్యాయని, లెవెల్ క్రాసింగ్ 108 కాటన్ మిల్లు దగ్గర, లెవెల్ క్రాసింగ్ 107 హీరోహోండా షోరూం దగ్గర అండర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం కేబుల్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తి స్థాయిలో పనులు మొదలవుతాయని ఎంపీ తెలియజేసారు. వర్షాకాలం మొదలైందని, తిరుపతి పార్లమెంటు పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జిలలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. ఎంపీ నిధులు, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిధులతో తిరుపతి బస్టాండ్ ఎదురుగ నిర్మించ తలపెట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని ఎంపీ రైల్వే అధికారులను కోరారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఒక ప్రక్కన పనులు మొదలయ్యాయని, త్వరలో మరో వైపు పనులు మొదలెడుతామని వారు తెలిపారు. రేణిగుంట సంత గేటు వద్ద కూడా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించనున్నారని తెలిపారు. అలాగే రేణిగుంట రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి నెం. 171 నుంచి 175 వరకు 1200 మీటర్ల పొడవున సరైన నీటి పారుదల సౌకర్యం లేదని వారికి తెలిపారు. రైలు మార్గం పక్కనే ఉన్న కాలువలో పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు నిలిచిపోతోందని వర్షాకాలంలో డ్రైనేజీ సరిగా లేకపోవడంతో ట్రాక్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని అక్కడ సరైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. మొత్తం రూ.200 కోట్లతో రేణిగుంట రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ పనులు నాలుగు దశలలో చేపడతారని మొదటి దశ పనులు త్వరలో ప్రారంభమవుతా యన్నారు. అవసరమైన అనుమతులు త్వరగా సాధించి పనులు మొదలెట్టాలని అనుమతుల విషయంలో ఏవైనా అవరోధాలు ఉన్నట్లయితే తన సహకారం తీసుకోవాలని అధికారులను కోరారు. దీంతోపాటు గూడూరు తిరుపతి మూడవ రైల్వే లైన్ కూడా శాంక్షన్ అయ్యిందని, ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. పూడి, ఏర్పేడు రైల్వే లైన్ నిర్మాణం కోసం త్వరితగతిన భూసేకరణ చేయడం కోసం జిల్లా కలెక్టరుతో మాట్లాడుతానని తెలిపారు.

# వరద ప్రాంతాలలో ముమ్మరంగా సహాయక చర్యలు



### పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు భరోసా
### గ్రామాలలో విద్యుత్తు పునరుద్ధరణ.. వైద్య శిబిరాలు ఏర్పాటు
### రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 4)**

వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని కృష్ణా నది పరివాహక ప్రాంత గ్రామాలైన పెనుమూడి నుండి లంకెవాని దెబ్బ వరకు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా లంకెవాని దెబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కృష్ణ నదికి వరదలు వచ్చి నాలుగు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంపు గ్రామాలను విజయవాడ నుంచి అనుక్షణం పర్యక్షిస్తున్నారని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వరద బాధిత కుటుంబాలకు మంచినీళ్లు భోజన వసతి పాలు మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన కృష్ణ తీర ప్రాంత ప్రజలకు పెను ప్రమాదం తప్పిందని అన్నారు. కృష్ణా నదికి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున వరద వచ్చినా ఆపగలిగేమంటే నాయకులు అధికారుల సమిష్టి కృషి అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇంత పెద్ద విపత్తుని కుటుంబ సమస్యగా తీసుకొని నాయకులను, అధికారులు అప్రమత్తం చేయడంతో విపత్తు నుంచి బయట పడ్డామన్నారు. అయితే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాపించే వంటి వ్యాధులు, విష జరాలు, ఇతర అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధతో పరిసరాలను పరిశుభ్రపరచాలని కోరారు. వరద ముప్పు ప్రాంతాల్కైన రుద్రవరం, పిరాట్లంక చెనుపల్లివారిపాలెం,గంగడి పాలెం, రాజు కాలువ తీర ప్రాంతమైన లంకెవాని దిబ్బ గ్రామాలను పరిశీలించటం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నివేదికలను తయారుచేసి సీఎం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. కృష్ణ నది కరకట్టను అప్పటి బ్రిటిష్ వారు నిర్మించారని 150 సంవత్సరాలుగా కరకట్టను పటిష్ట పరచక పోవడంతో, కృష్ణానది తీరప్రాంతాల వెంబడి ఉన్న కర్క అన్నిచోట్ల బలహీన పడిరదని చెప్పారు. కరకట్ట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. తీర ప్రాంత గ్రామ ప్రజలు రవాణా సౌకర్యాలు లేక రోడ్ల అధనంగా ఉండడం చేత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించాలన్నారు. గ్రామాలలో కరెంటు పోతే దాదాపు 16 గంటల పాటు విద్యుత్ సౌకర్యం లేక చిన్నారులు మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించే దిశగా



ముందుకు వెళతామన్నారు. గ్రామీణ ప్రాంత లాభివృద్ధి తో పాటు వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వైర్లను స్తంభాలను పునర్ధరించాలని అధికారులను సూచించారు. లంకెవాని దెబ్బ గ్రామంలో వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు దాదాపు 5 కిలోమీటర్ల మేర సముద్రంలో రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు భవిష్యత్తులో ఎటువంటి వరదలు రాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధర్ రావు, గూడపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి మధు ఇంట కేశ ఖండన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)**

గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట గ్రామంలో గిద్దలూరు మండల జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్ కుమార్తెలు చి. యశస్విని, చి. మనస్వినిల పుట్టినరోజు, కేశ ఖండన వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడతా తిమ్మయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, అర్ధవీడు జడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ మరియు ముండ్ల పాడు టిడిపి నాయకులు కె శేషగిరి సర్పంచులు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఘాట్‌లో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)**


నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నిమజ్జన ఘాట్‌లో అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లను టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , నగర మాజీ మేయర్ భాను శ్రీతో కలిసి పరిశీలించారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తున నిమజ్జనానికి విగ్రహాలు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వసతి చెరువులో నీటిమట్టం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. అనంతరం కార్పొరేషన్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ మండల అధ్యక్ష పీఠంపై పోటీకి సిద్ధమవుతున్న జనసేన నాయకుడు పెద్ది శెట్టి మనోజ్ రాయల్

### పార్టీ ఆవిర్భావం నుంచి ప్రచారంలో ముందంజ
### గడచిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీకి పూర్తిగా సహాయ, సహకారాలు
### సింగరాయకొండ మండల అధ్యక్ష పీఠం జనసేన పార్టీ కైవసం చేసుకోవాలని మనోజ్ రాయల్ ఆకాంక్ష
### అధిష్టానం నేతల వద్ద రాజకీయ పలుకుబడి అధికం
### ఇప్పటి నుంచి గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టిన రాయల్

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 4)**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఉమ్మడి కూటమి జనసేన సీనియర్ నాయకుడు పెద్ది శెట్టి మనోజ్ రాయల్ మండల అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఇప్పటినుంచి ఆయన చాప కింద నీరు లాగా రాజకీయ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ తనదైన శైలిలో కూటమి ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి పార్టీల నేతలతో సఖ్యత గా ఉంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగిపోతూ జనసేన ఉమ్మడి కూటమి జనసేన పార్టీ తరఫున పెద్ది సెట్టి మనోజ్ రాయల్ అధ్యక్ష పీఠంపై సీత కన్ను వేశాడు ఆయన కి అనుకూలంగా ఉమ్మడి కూటమి నేతలతో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాడని



సమాచారం అయితే ఈ నేపథ్యంలో భాగంగా గడచిన సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి జనసేన పార్టీ తరఫున పెద్ది శెట్టి మనోజ్ రాయల్ పేరు బలంగానే వినిపిస్తుంది. రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఈ రోజు వరకు ఆయన పార్టీ తరఫున చేసిన కృషి అంతా ఇంత కాదు. తన సహాయ శక్తుల గడచిన శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో కొండపి తెలుగుదేశం పార్టీ కూటమి నాయకుడు మూడుసార్లు హ్యాట్రిక్ సాధించిన వీర విధేయుడు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు అందరివాడు అయిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి గెలుపు కోసం పగలు రాత్రి తేడా లేకుండా కూటమి తరుపున పెద్ది సెట్టి మనోజ్ రాయల్ స్వామి విజయానికి ఎంతో కృషి చేయడమే కాకుండా ఆయన్ని కొండపిట్టంపై భారీ మెజార్టీతో గెలిపించుకొని తీరుతామని పెద్ది శెట్టి మనోజ్ రాయల్ అప్పట్లో ముందుగానే చెప్పకనే చెప్పాడు. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఏది ఏమైనా రాజకీయ అనుభవం అన్ని వర్గాల ప్రజలతో కలిసి మెలిసి నిత్యం తిరుగుతూ ప్రజలతో మమేకమై ముందుకు సాగిపోతున్న ఉమ్మడి కూటమి జనసేన పార్టీ సింగరాయకొండ సీనియర్ నాయకుడు పెద్ది శెట్టి మనోజ్ రాయల్ సింగరాయకొండ మండల అధ్యక్ష పీఠంపై జనసేన ఉమ్మడి పార్టీ తరఫున పోటీ చేయబోతున్నట్లు పెద్ది శెట్టి మనోజ్ రాయల్ బుధవారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## విద్యుత్ సమస్యలపై అధికారులతో సమీక్ష

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)**

నెల్లూరు రూరల్ కరెంట్ సమస్యలపై అధికారులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం సమీక్షించారు. విద్యుత్ అధికారులతో నెల్లూరు రూరల్ కరెంటు సమస్యలపై డివిజన్ల వారీగా, గ్రామాల వారీగా కరెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కరెంటు సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, నూతన సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని, లైన్ మెన్ల కొరత తీర్చాలని ఆయన సూచించారు.



ఈ సమీక్షలో విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఈఈలు సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, డిఈలు అశోక్, భాను నాయక్, మధుసూదన్‌రెడ్డి, కిరణ్, ఏఈలు రాజాబాబు, శ్రీలక్ష్మి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రేపల్లి సెక్టార్-2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)**

మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో వీరేపల్లి సెక్టార్‌లో వీరేపల్లి-2 అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు కిషోరి బాలికలకు ఇతరులకు పోషకాహారం గురించి పోష కాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నా పౌష్టికాహారం రక్తహీనత , చిరుధాన్యాలు వ్యక్తిగత పరిశీలనత బాల్య వివాహాల గురించి ఆకుకూరలు, పాలు, పండ్లు పాల పదార్థములు ఎక్కువగా తీసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబి ఈవెంట్ కమ్యూనిటీ బేసడ్ ఈవెంట్స్ వేడుకలు అనగా గర్భవతి ఆహ్వానం అన్నప్రాసన కార్యక్రమం, ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం సామాజిక ఆరోగ్య కార్యక్రమం సుపోషణ దివాస్ మొదలైన కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ. విజయలక్ష్మి, స్కూల్ హెడ్మాస్టర్ బ్రహ్మయ్య , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఎంఎల్ హెచ్పీ రమ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్విస్, పేస్ ఇంజినీరింగ్ కాలేజీల సహకారంతో 10 వేల పులిహోర ప్యాకెట్‌లు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)**

క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, పేస్ ఇంజనీరింగ్ కళాశాలల సహకారంతో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 వేల పులిహోర పాకెట్స్‌ను విజయవాడ వరద బాధితులకు పంపించడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్, ఆ శాఖ సిబ్బంది ఆద్వర్యంలో ఫుడ్‌ను ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తీసుకు వెళ్లారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వారు 5 వేల పులిహోర పాకెట్స్‌ను, పేస్ ఇంజనీరింగ్ కళాశాల వారు 5వేల పులిహోర పాకెట్స్‌ను విజయవాడ వరద బాధితులకు అందించారు.

## విజయవాడ వరద బాధితులకు సహాయార్థం మాగుంట రూ.10 లక్షలు వితరణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)**

గత నాలుగు రోజులుగా ఎన్నడూ లేని విధంగా కురిచిన అధిక వర్షాలతో విజయవాడ నగరం వరదతో అతలాకుతలమై అనేక బాధలు పడుచూ విపత్కర పరిస్థితిలో వున్న వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, కావున వారికి ఆహార పదార్థాలు అందజేయుటకు ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు. మాగుంట శ్రీనివాసులురెడ్డి, టి.డి.పి. యువ నాయకులు, మాగుంట రాఘవరెడ్డి కోరుతూ, తమ వంతుగా రూ.10 లక్షలు విరాళాన్ని ఈ రోజు ప్రకాశం జిల్లా కలెక్టర్‌కి వారి కార్యాలయ ప్రతినిధుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒంగోలు సూపర్ బజార్ చైర్మన్ తాతా ప్రసాద్, మాజీ జిల్లా సహకార సంఘ అధ్యక్షులు, బెల్లం సత్యనారాయణ, జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు, కండె శ్రీనివాసరావు, మాజీ జిల్లా డైరీ అభివృద్ధి అధ్యక్షులు, కుప్పా రంగనాయకులు, మాజీ సెన్సార్ బోర్డు సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, జయవరం కృష్ణారెడ్డి, షేక్ అన్సార్ భాష, మాగుంట పిఏ లు రామకృష్ణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు మున్సిపాలిటీకి కొత్త అధికారులు

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)**

గిద్దలూరు నగర పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఎం.శ్రీనివాస్ రెడ్డి నియమించారు. ఎం.శ్రీనివాస్ రెడ్డి గతంలో అద్దంకి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్‌గా బివి రంగారావు నియమించారు. బీవీ రంగారావు గతంలో మార్కాపురం మున్సిపాలిటీ ఆర్.ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# పరదాల చాటున తిరిగిన జగన్మోహన్ రెడ్డికి ప్రజల కష్టాలెలా తెలుస్తాయ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)

**కష్టకాలంలో చంద్రబాబు నాయుడు ప్రజల మధ్యలో ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది**
**ఊహించని విపత్తుతో ఇబ్బందుల్లో ఉన్న ప్రజల వద్దకెళ్లి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరం**
**లక్షల కోట్లు ప్రజల సొత్తును దోచేసిన జగన్మోహన్‌రెడ్డి విరాళంగా రూ.కోటి మాత్రమే ఇవ్వడం బాధాకరం**
**బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉదారంగా స్పందించాలి**
**మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. ఎప్పుడూ చూడని డిజాస్టర్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు. వరదలు సంభవించిన మరుక్షణం నుంచే సహాయక చర్యల్లో నిమగ్నమవడం గతంలో ఎప్పుడూ చూడలేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పడవలు, జేసీబీలో తిరుగుతూ వరద బాధితులతో మాట్లాడటంతో పాటు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ చేయడం గతంలో ఎప్పుడైనా చూశామా అన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏనాడైనా సీఎంగా జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లాడా..జనం మధ్యలో ఎప్పుడైనా తిరిగాడా అని ప్రశ్నించారు. వరదలతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. జగన్మోహన్ రెడ్డి మొదట తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల సొత్తును లక్ష కోట్లు దోచేశాడన్నారు. ఆ తర్వాత ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి లెక్కకు మించి సంపాదించాడని ఆరోపించారు. ఈ రోజు దేశంలో అత్యంత ధనిక రాజకీయ నాయకులుగా రూ.5 లక్షల కోట్లతో శరద్ పవార్ కుటుంబం ఉంటే..రూ.3.5 లక్షల కోట్లతో మన జగనన్న రెండో స్థానంలో ఉన్నారన్నారు. ఈ రెండు కుటుంబాల ఆస్తులు కలిపితే అదానీ, అంబానీల కంటే టాప్ లిస్టులో ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి రూ.43 వేల కోట్లు అక్రమంగా ఆర్జించాడని సీబీఐ ఎప్పుడో చార్జిషీటు ఫైల్ చేసింది. ఈ రోజు ఆ ఆస్తుల విలువ ఎంత, జనం సొమ్ముతో ఇంత కోటీశ్వరుడిగా అవతారమెత్తిన జగన్మోహన్ రెడ్డి ఈ రోజు వారు కష్టాల్లో ఉంటే సాయం రూ.కోటితో సరిపెట్టడం దురదృష్టకరమన్నారు. దోపిడీ చేసిన సొత్తులో ఒక్క శాతం మొత్తం ఇచ్చినా ప్రజల కష్టాలు కొంతమేరైనా తీరిపోతాయన్నారు. బుడమేరు వరదకు చంద్రబాబు నాయుడు కారణమని జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కృష్ణానదిలో 11.50 లక్షల క్యూసెక్కులకు పైగా ప్రవాహంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతుంటే..అక్కడికెళ్లి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. వరదలు వచ్చిన మూడో రోజుకి చంద్రబాబు నాయుడు జనంలోకి వచ్చారని, అబద్ధాలు చెప్పడానికి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సిగ్గుందా అని ప్రశ్నించారు. ఆగస్టు 31న వరద ప్రారంభమైతే సెప్టెంబర్ 1వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రజల మధ్యలో ఉన్నారన్నారు. రైలులో హైదరాబాద్ వెళుతూ వరదల్లో చిక్కుకుంటే..నేను సంపాదించిన సంచులను తుమ్మల నాగేశ్వరరావు దాటించాడని కాకాణి కూస్తాడు. తోడేరు పక్కనే ఉండే మరుపూరులో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికారుల సంతకాలు లేకుండా బంధువుల పేర్లకు దారాధత్తం చేస్తుంటే ఊరుకోవాలా అన్నారు. భూఅక్రమాలపై విచారణలో భాగంగా పోలీసులు, రెవెన్యూ అధికారులు ఒకరి ఇంటికి పోతే నగలు దొంగతనం చేశారని చెప్పడానికి నోరెలా వచ్చిందని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వ్యక్తి రెవెన్యూ, పోలీసు అధికారులను దొంగలని మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

రోజుకు రెండు సార్లు నన్ను, రోజు మార్చి రోజు చంద్రబాబు నాయుడిని తిడితే చేసిన పాపాలు పోతాయనుకుంటున్నాడోమో.. ఏదీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని వేషాలు వేసినా దోచుకున్న ప్రజాసొత్తు ప్రతి రూపాయినీ కక్కిస్తామన్నారు. ప్రస్తుత ప్రజలు కష్టాల్లో ఉన్నారనే విషయమైనా గ్రహించి రాజకీయాలను పక్కన పెట్టాలని వారికి హితవు పలుకుతున్నామన్నారు.

వరద బాధితులను ఆదుకునేందుకు ఎవరికి తోచిన రీతిలో వారు స్పందించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామన్నారు. అందరూ ఉదారంగా స్పందించి ప్రభుత్వానికి విరాళాలు అందజేయాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

## పొదిలి సిఐ, యస్ఐ లను కలిసిన టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4) పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వేమనను కొనకనమెట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురికి శాలువాలు కప్పి బొకేలు అందజేసి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గొట్లగట్టు సర్పంచ్ సుఖదేవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, వెంకట నారాయణ చౌదరి, ముప్పా కాటం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసరాలు అందజేత




(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 4) విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రకాశం జిల్లా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988-89 బ్యాచ్ స్టూడెంట్స్ కంభం ఉపసర్పంచ్ సయ్యద్, ఖాసిం, బాబ్జి, సత్యం, చిట్టి, రసూల్‌లు బుధవారం వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.

## వరద బాధితులను ఆదుకోండి

**బడుగు వెంకటేశ్వర్లు**





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 4)
మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం గత మూడు రోజులుగా విజయవాడ ను చుట్టుముట్టి ప్రజలకు త్రాగునీరు ఆహారం కనీస వైద్య సౌకర్యం అందుబాటులో లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో వరద బాధితులకు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖలు అధికారులు ప్రజలు దుకాణాలు విద్యార్థులు నుండి విరివిరిగా విరాళాలు సేకరి కార్యక్రమం చేపట్టారు. రూ.2560 లు నిధిని సేకరించినట్లు తెలిపారు. ఈ నిధిని రాష్ట్ర కేంద్రానికి జిల్లా సెంటర్ పంపుతున్నట్లు తెలిపారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులకు సహాయ, సహకారాలు అందించిన విరారాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు జి రాములు, రమేష్, కత్తి ఏబు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన జనసేన మండల అధ్యక్షుడు గూడ శశిభూషణ్



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, సెప్టెంబర్ 4) జరుగుమల్లి తహసీల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన బి.జనార్ధన్‌ను జనసేన పార్టీ మండల అధ్యక్షులు గూడ శశి భూషణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని తెలిపారు. జగనన్న కాలనీల పేరుతో నాయకుల అనుచరులకు భూములు కట్టబెట్టారని, వాటిపై సమగ్ర విచారణ జరిపి అర్హులు లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. శశి భూషణ్ తెలిపిన అంశంపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట జనసేన నాయకులు ఉన్నారు.

## పొదిలిలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)
పట్టణంలోని కర్నూల్ రోడ్డు సమీపంలోని బెల్లంకొండ నగర్‌లో బిజెపి పొదిలి పట్టణ, రూరల్ మండల కార్యాలయాన్ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొదిలి పట్టణ కన్వీనర్లు, రూరల్ మండలం కన్వీనర్లు సహ కన్వీనర్లు, మోర్చా ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ దేశ వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. నేటి నుంచి పొదిలి పట్టణ, రూరల్ మండలంలో కూడా సభ్యత్వ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి, కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వికటిత భారత్, జాతీయ రహదారుల అభివృద్ధి, నూతన రైల్వే మార్గాలు, ఆర్టికల్ 370 రద్దు, కాశ్మీర్ సమస్య పరిష్కారం, అయోధ్య రామ మందిరం, కాశీ విశ్వేశ్వరాలయం పునర్నిర్మాణం, నూతన న్యాయ చట్టాలు, రక్షణ శాఖలో మార్పులు, తనదైన విదేశాంగ విధానం ద్వారా దేశాభివృద్ధికి మోడీ చేస్తున్న కృషిని చూసి అనేక మంది బిజెపిలో చేరడానికి ముందుకు వస్తున్నారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీలోకి దేశభక్తి భావాలు కలిగిన యువకులను, కార్మికులను, రైతులను, మేధావులను ఆహ్వానిస్తున్నామన్నారు. పార్టీ సిద్ధాంతాలు, భావజాలం కలిగిన వ్యక్తులను మరిచి పోకుండా గుర్తించి పార్టీ సభ్యులుగా చేర్పించాలన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరదలుచుకున్నవారు 8800002024 నెంబర్కు మిస్డ్ కాల్ ఇస్తే ఓటిపి వస్తుందన్నారు. మీ మొబైల్ నెంబర్, మీ పూర్తి పేరు, చిరునామా నమోదు చేస్తే బిజెపి సభ్యత్వ నమోదు కార్డు తయారవుతుందన్నారు. అప్పుడు మీరు బిజెపిలో సభ్యులుగా చేరినట్లు అవుతుందని తెలిపారు. పట్టణం, గ్రామాలలో బూత్ స్థాయిలో స్టాల్స్ (సభ్యత్వ నమోదు స్టాల్స్) ఏర్పాటు చేసుకొని సభ్యత్వాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి ప్రాంత బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, రమణారెడ్డి, పి నారాయణ, సాలెటి కోటేశ్వరరావు, చిట్టంశెట్టి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నారాయణ, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## టీడీపీలోకి వైసీపీ కీలక నేతలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)
ముత్తుకూరు మండలం దొరువులపాళెం పంచాయతీకి చెందిన మారంరెడ్డి విక్రమ్ రెడ్డి, ఇసనాక విష్ణువర్ధన్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆత్మీయ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆహ్వానం పలికారు. తొలి నుంచి కాంగ్రెస్, వైసీపీలో కొనసాగిన ఇసనాక చంద్రారెడ్డి మనుమడు విక్రమ్ రెడ్డి టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. తాత ఆశీస్సులతో టీడీపీలో చేరిన యువనేత విక్రమ్ రెడ్డితో పాటు మిగిలిన నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ముత్తుకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలమైన శక్తిగా మారుతోందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంకా చాలా మంది నాయకులు టీడీపీలో చేరుతామని ముందుకొస్తున్నారన్నారు. స్థానిక నాయకత్వంతో చర్చించిన తర్వాత మంచి వారిని మాత్రమే టీడీపీలోకి స్వాగతిస్తామన్నారు. విక్రమ్ రెడ్డి చేరిక అనంతరం ఇసనాక చంద్రారెడ్డి ఇంటికెళ్లి ఆయనతో సోమిరెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.





## అన్యాక్రాంతమైన ఆలయ భూమిని స్వాధీనం చేసుకున్న డిప్యూటీ కమిషనర్



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 4)
స్థానిక పామూరు పట్టణం కందుకూరు రోడ్‌లోని శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానంకి సంబంధించిన సర్వేనెంబర్ 176/2 లో గల 13.85 ఎకరాల్లో సుమారు కోటి రూపాయలు విలువచేసే దేవస్థానం భూమిలో ప్రవేట్ వెంచర్లకు వెళ్లేందుకు అక్రమ దారులు దేవస్థాన భూమిని ఆక్రమించి దారివేశారు. అక్రమంగా వేసిన గ్రావెల్ రహదారిని డిప్యూటీ కమిషనర్ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అన్యక్రాంతమైన భూమిని దేవాదయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపాలెం నారాయణ స్వామి గుడి చైర్మన్ మదన వేణుగోపాలస్వామి, గుడి చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కావేరి సుబ్బయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయపట్నం 1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)
ఉలవపాడు మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో రామాయపట్నం 1 సెక్టర్ పెదపట్టపాలెం, పల్లిపాలెంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు కిషోరి బాలికలకు ఇతరులకు పోషకాహారం గురించి పోష కాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నా పౌష్టికాహారం రక్తహీనత చిరుధాన్యాలు వ్యక్తిగత పరిశీలనత బాల్య వివాహాల గురించి ఆకుకూరలు పాలు, పండ్లు పాల పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబి ఈవెంట్ కమ్యూనిటీ బేసడ్ ఈవెంట్స్ వేడుకలు అనగా గర్భవతి ఆహ్వానం,అన్నప్రాసన కార్యక్రమం, ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం సామాజిక ఆరోగ్య కార్యక్రమం సుపోషణ దివాస్ మొదలైన కార్యక్రమాలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ.విజయలక్ష్మి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఎంఎల్ హెచ్పీ రమ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి సీఐ షేక్ ఖాజావలికి సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 4)

కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాస్ మాదిగ, ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, కనిగిరి నియోజకవర్గ కో ఇంచార్జ్ జెపి రాజ్ మాదిగ ,కనిగిరి మండల టౌన్ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ కలిశారు. వీరి ఆధ్వర్యంలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో దాదాపు 50 వేల పైగా మాదిగలు జనాభా ఉన్నారని వారు పలు సమస్యల మీద మిమ్మల్ని ఆశ్రయిస్తే వారికి న్యాయం చేకూర్చాలని విన్నవించుకున్నారు. సిఐ సానుకూలంగా స్పందించి ముందుగా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నందుకు మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. మాదిగలకు ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందంటే మందకృష్ణ మాదిగ దయవలనే అన్నారు. అలానే వితంతువులు, వృద్ధుల పింఛన్లు పెంపొందించడానికి సమాజంకి ఆయన ఉద్యమం ఎంతో తోడ్పడిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ తొలితరం సీనియర్ నాయకులు కొడవడికంటి దాసు మాదిగ, పీసీపల్లి మండల అధ్యక్షుడు సుదీర్ మాదిగ, దాసరి బాబురావు మాదిగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్ట్ పార్టీ కనిగిరి మండల, టౌన్ అధ్యక్షులుగా మాసిపోగు బాబు మాదిగ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 4)

కనిగిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రావునూతల కోటయ్య మాదిగ, కనిగిరి నియోజకవర్గం కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ, వీరు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి మండల అధ్యక్షుని గ్రామ అధ్యక్షులను ఎన్నుకున్నారు. కనిగిరి మండలం మహాజన సోషలిస్ట్ పార్టీ టౌన్ అధ్యక్షుడిగా కనిగిరి మండలంలోని శ్రీరంగపురం గ్రామానికి చెందిన మాసిపోగు బాబు మాదిగను నియమించారు. ఈ కార్యక్రమానికి వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు గూడూరు శేఖర్ మాదిగ, కుమ్మరి కుంట రాజు మాదిగ, పిసీ పల్లె మండల నాయకులు సుధీర్ మాదిగ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఓం హాస్పిటల్ ప్రారంభం

### ముఖ్య అతిథులుగా హాజరైన కోటంరెడ్డి సోదరులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)

నెల్లూరు నగరంలోని సంజయ్ గాంధీ డాక్టర్ యశో వర్ధన్, డాక్టర్ అనూష, కే నవీన్ కుమార్, డాక్టర్ సిఎన్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓమ్ హాస్పిటల్స్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలుగురు అత్యాధునికమైన డాక్టర్లు ఆధునిక వసతులపై హాస్పటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ యశో వర్ధన్, డాక్టర్ అనూషలు మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో న్యూరో, పిడియాట్రిక్ , ఆర్థోపెడిక్‌కి సంబంధించి అత్యాధునిక సేవలను సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. సామాన్య ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందజేయాలన్న లక్ష్యంతో ఈ హాస్పటల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత రంజి క్రీడాకారుడు మల్ రెడ్డి కోటారెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్, డాక్టర్ శ్రీనివాస తేజ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అజయ్ బాబు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్, టిడిపి నేత ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ పదవికి వన్నెతెచ్చిన డాక్టర్ ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 4)

పామూరు పట్టణ రెండో ఎంపిటిసి పదవి స్వీకరించిన నుంచి ప్రజలకు ఎక్కడ ఏమి కావాలో ఏమి అవసరము తెలుసుకొని వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నారు అందులో భాగంగా బుధవారం విద్యుత్ స్తంభాల కొరత ఉందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి విన్నపించుకోగా వెంటనే స్పందించిన శాసనసభ్యులు సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. ఈ రోజు కార్యరూపం దాల్చారు. ఎంపీటీసీ ఆకుపాటిని ప్రజలు సేవ చేసే నాయకులు దొరకటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈ జిలాని, వాయునేని మహేంద్ర , నీరు కట్టు రసూల్, లైన్‌మెన్ కాలేషా, ఒంగోలు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 4)




నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ ధరలు అదుపులో పెట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఈనెల ఆరవ తేదీ కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు కోరారు. బుధవారం స్థానిక దర్శి చెంచయ్య భవన్ లో ధర్నా కు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలు కొనితినే పరిస్థితి లేకుండా పోయిందని సంపన్నులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాస్తూ పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అన్నారు. చేపట్టాలని పెరుగుతున్నటువంటి పెట్రోల్ డీజిల్ ధరలను అదుపులో ఉంచాలని కోరారు. పౌరసరఫర దుకాణాలను ప్రతిష్ట పరచాలని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా సంవత్సరానికి 200 దినాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు గుజ్జులా బాలిరెడ్డి కార్మిక సంఘ నాయకులు షేక్ ఖాసిం వలి, విద్యార్థి సంఘం నాయకులు పవన్ కళ్యాణ్, యువజన సంఘం నాయకులు పుట్టా సుబ్బారావు, సిపిఐ నాయకులు కోటయ్య, అంకమ్మ దుర్గాప్రసాద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు లాయర్ పేట సాయి బాబా మందిరం వితరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)



ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరం షిర్డీ సాయి కల్చరల్ మిషన్ తరఫున ఆహార పొట్లాలను షిర్డీ సాయి కల్చరల్ మిషన్ నిర్వాహకులు విజయవాడకు పంపారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ఇటీవల భారీ వర్షాలకు కృష్ణ జిల్లా విజయవాడలోని పలు ప్రాంతాలు నీట మునిగి జన జీవనం అస్తవస్త్యం అయిన సంగతి మనకు విధితమే పూర్తిగా వరద నీటిలో మునిగి పోయి కష్టాలలో ఉన్న సాటి మనుషులను ఆదుకోవాలనే సంకల్పంతో ఒంగోలు లాయర్ పేట షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు నడుం కట్టారు. ఆహార పొట్లాలు వాటర్ బాటిల్స్‌ను వాహనాలలో విజయవాడకు బుధవారం తరలించి మాన వత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ విజయవాడలో భారీ వర్షాలకు వరదలు వచ్చి నీట మునిగి కష్టాలలో ఉన్న అభాగ్యులకు అండగా ఉండాలని నిర్ణయించి ఆలయం తరఫున ఆహార పదార్థాలు, తాగునీటి బాటిల్స్ విజయవాడకు వాహనాలలో తరలిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడలో వరదలకు గురైన బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుతూ సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు డాక్టర్ రాయపాటి ప్రసాద్ రావు, మల్లాది వెంకట సుబ్బమ్మ, శ్రీధర్ రెడ్డి, వై. సాయి బాబు, సాయి రాజ్, చంద్ర రెడ్డి, హరినాథ్ రెడ్డి, గంజాం విజయకుమార్, చాకిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారులను కలిసిన కాపు నేతలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)

పొదిలిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులును బుధవారం వారి కార్యాలయాల్లో ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ మార్కాపురం నియోజకవర్గ ఛైర్మన్ మలిశెట్టి ఏడుకొండలు, స్థానిక టిడిపి కాపు సంఘం నాయకులు ముని శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. పట్టణంలోని సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.



## సభ్యత్వ నమోదు ప్రారంభించిన బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)

గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సభ్యత్వ నమోదులో పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంతేగాక జిల్లాలో గిద్దలూరు అసెంబ్లీ సభ్యత్వాలు మొదటి స్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,రాష్ట్ర బిసీ 56 సంఘాల కన్వీనర్ కె సుబ్బారాయుడు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, రాచర్ల మండల అద్యక్షులు ఎం.రాజ గోపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు ఏంవీ రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి,రమేష్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర చక్రం పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి ఎమ్మెల్యే పాశిం నెలజీతం విరాళం



(షణ్ముఖ వెలుగు, గూడూరు, సెప్టెంబర్ 4)

వరద బాధితుల సహాయార్థం వారి నెల జీతం రూ. 1,50,000ను ముఖ్యమంత్రి సహాయనిధికి డాక్టర్ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ బహుమతిగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదల వలన విజయవాడ, చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గట్స్ ఉన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు అక్కడే ఉంటూ వారికి వరద బాధితులకు కావల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసేలా నిరంతరం పనిచేస్తున్నారు. ఈ వయస్సులో కూడా 22 కి.మీ మోకాలు నీటిలో కూడా పర్యటిస్తూ వారి భరోసా కల్పిస్తూ సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పనితనం తెలిసిన నాయకుని లక్షణం, ప్రజలపై ఉన్న అభిమానం గల నాయకుడు మా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అటువంటి నాయకుని ఆధ్వర్యంలో మేము పనిచేయడం మా అదృష్టమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఈ రోజు ముఖ్యమంత్రి సహాయానిధికి నా జీతాన్ని డొనేట్ చేస్తున్నామన్నారు. నేనే కాదు గూడూరులో ఉన్న పెద్దలు రామ్మోహన్ రావు 50 వేలు, శ్రీ కృష్ణ మందిరం తరపున సోమిశెట్టి చెంచురామయ్య 1 లక్ష, ఆర్ఆర్ క్లబ్ వారు 50 వేలు మొత్తం 2,00,000 లక్షల రూపాయలను సీఎంఆర్ఎఫ్ నిధికి పంపుతున్నామన్నారు. ఇంకా కూడా గూడూరు నుండి పెద్దలు అందరూ కలసి డొనేట్ చేస్తామన్నారు. ముందుకు వస్తున్నారు. వారందరి దగ్గర కలెక్ట్ చేసి సీఎంఆర్ఎఫ్ నిధికి పంపుతామన్నారు.

## నూతన ఎస్ఐ పి కోటేశ్వరరావును సన్మానించిన మండల ఆర్య వైశ్య సంఘం సభ్యులు



(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 4)

రాచర్ల మండలం నూతన ఎస్ఐ పి కోటేశ్వరరావును రాచర్ల మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు రాచర్ల నూతన ఎస్ఐ పి కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పేదవారికి పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రాచర్ల మండలం అధ్యక్షుడు లఘుమరాపు, సుబ్బారావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కొల్లి బాలకృష్ణ మూర్తి, సెక్రటరీ లింగం పుల్లయ్య, శివపురం శ్రీను, వాసులు కూమార్ ,రాఘవేంద్ర , రాచర్ల ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వరద బాధితులకు స్వయంగా రంగంలోకి దిగిన గాజులపల్లి రెస్క్యూ టీంకు నేతృత్వం



**మహిళలు, పిల్లలను నీళ్ళలో నుంచి రక్షిత శిబిరాలకు తరలింపు**
**వరదనీటిలో వెళ్ళి ఆహారం, పాలు నీరు పంపిణీ**
**ఏపిఎస్డిఎం అండ్ ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్ గాజులపల్లికీ అభినందనల వెల్లువ**







(షణ్ముఖ వెలుగు ప్రత్యేక ప్రతినిధి, గిద్దలూరు, సెప్టెంబర్ 4)

సహాయం చేసేందుకు అధికారం హోదా అడ్డు రాలేదు. వరద బాధితులను చూసి దిగ్భ్రాంతి చెంది తానే రంగంలోకి దిగి బాధితులకు సహాయం చేస్తున్నారు. చిన్నపిల్లలు మహిళలు వరద నీటి నుంచి రక్షిత శిబిరాలకు తరలిస్తున్నారు. వరదలు చిక్కుకుపోయిన బాధితులకు ఆహారం పాలు నీరు పంపిణీ చేస్తున్నారు. ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గాజులపల్లి శ్రీనివాసులు వరద బాధితులకు చేస్తున్న సేవలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గిద్దలూరు నియోజకవర్గం బ్రాహ్మణపల్లెకు చెందిన శ్రీనివాసులు విధి నిర్వహణలో ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గిద్దలూరు ప్రాంతం నుంచే గాక గతంలో పనిచేసిన నెల్లూరు,చిత్తూరు,తిరుపతి జిల్లాల నుంచి ఈ అధికారి సేవలకు అభినందనలు తెలిపారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శనీయం

### వేమిరెడ్డి దంపతులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 4)

మనకు విద్యాబుద్ధులు నేర్పి, ఉత్తమ జీవితానికి బాటలు చూపే ఉపాధ్యాయులు సమాజ మార్గనిర్దేశకులని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతికి గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశానికి అత్యంత విలువైన సేవలు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. మానవ జీవన వికాసానికి ఆదరువు గురువేనని, అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారని గుర్తు చేశారు.

## విజయవాడ వరద బాధితులకు లాయర్ పేట సాయి బాబా మందిరం వితరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరం షిర్డీ సాయి కల్చరల్ మిషన్ తరఫున ఆహార పొట్లాలను షిర్డీ సాయి కల్చరల్ మిషన్ నిర్వాహకులు విజయవాడకు పంపారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ఇటీవల భారీ వర్షాలకు కృష్ణ జిల్లా విజయవాడలోని పలు ప్రాంతాలు నీట మునిగి జన జీవనం అస్తవస్యం అయిన సంగతి మనకు విధితమే పూర్తిగా వరద నీటిలో మునిగి పోయి కష్టాలలో ఉన్న సాటి మనుషులను ఆదుకోవాలనే సంకల్పంతో ఒంగోలు లాయర్ పేట షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు నడుం కట్టారు. ఆహార పొట్లాలు వాటర్ బాటిల్స్‌ను వాహనాలలో విజయవాడకు బుధవారం తరలించి మాన వత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ విజయవాడలో భారీ వర్షాలకు వరదలు వచ్చి నీట మునిగి కష్టాలలో ఉన్న అభాగ్యులకు అండగా ఉండాలని నిర్ణయించి ఆలయం తరఫున ఆహార పదార్థాలు, తాగునీటి బాటిల్స్ విజయవాడకు వాహనాలలో తరలిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడలో వరదలకు గురైన బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుతూ సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు డాక్టర్ రాయపాటి ప్రసాద్ రావు, మల్లాది వెంకట సుబ్బమ్మ, శ్రీధర్ రెడ్డి, వై. సాయి బాబు, సాయి రాజ్, చంద్ర రెడ్డి, హరినాథ్ రెడ్డి, గంజాం విజయకుమార్, చాకిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ప్రకాశం జిల్లా సిబ్బంది

**జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ప్రకాశం జిల్లా సిబ్బంది పాల్గొంటున్నారని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు జిల్లా నుంచి పంపుతున్న రెండు జనరేటర్ వాహనాలకు బుధవారం విద్యుత్ భవన్ వద్ద ఆయన జెండా ఊపి పంపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా నుంచి ఇప్పటికే 120 సిబ్బంది, ఇంజనీర్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. వంద హాలోజన్ బల్బులను కూడా పంపామని, ప్రస్తుతం 125కెవి సామర్థ్యం కలిగిన రెండు జనరేటర్లు పంపుతున్నామని, మరొక 50 మంది సిబ్బందిని పంపడానికి ఏర్పట్లు చేస్తున్నామని చెప్పారు. వరదల వల్ల విద్యుత్ శాఖకు భారీగా నష్టం జరిగిందన్నారు. 8 సబ్‌స్టేషన్లు మునిగిపోయాయని, దాదాపు వెయ్యి ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. ప్రజలకు యుద్ధప్రాతిపదికన



విద్యుత్ సరఫరా చేయడానికి సిబ్బంది, అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.

## విజయవాడ వరద బాధితుల సాయానికి సేవాసదన్ ముందడుగు



**హర్షం వ్యక్తం చేసిన కేవీపీఎస్ జిల్లా కమిటీ**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

వరదల్లో మునిగిపోయిన విజయవాడ వాసులకు సేవాసదన్ రాష్ట్ర శాఖ తరపున 5000 రూపాయలను సేవాసదన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి మాల్యాద్రి , రాష్ట్ర సహాయ కార్యదర్శి కట్టా ఏసునాధంలు బుధవారం విరాళం అందించారు. జిల్లా కార్యదర్శి రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలే మల్లికార్జున రావులకు అందించారు. ఈ సందర్భంగా సేవాసదన్ నాయకులు మాట్లాడుతూ వారిద్వారా విరాళాన్ని విజయవాడ వరద బాధితులకు చేరవేయాలని కోరారు. స్వయంగా గత నెలలో కూడా కేరళ వరద బాధితులకు 6000 రూపాయలను విరాళంగా అందజేశామని ,సేవా సదన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ప్రతి నెలా చేస్తూ గత సంవత్సర కాలంగా ఆపదలో ఉన్నవారిని తగిన విధంగా ఆదుకొంటూ ఉన్నామని, 2018 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన మేము ఒక బృందంగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా తమ సేవలను ప్రతి నెలా చేస్తున్నామని తెలిపారు. మా బృందంలో ఉన్న ప్రతి సభ్యుడు సేవా దృక్పంథంతో స్వచ్ఛందంగా సాయం చేస్తున్నారని, వారి వల్లే ఈ కార్యక్రమాలు చేయగలుగుతున్నామని అధ్యక్షుడు ఎన్.మాల్యాద్రి తెలిపారు. శ్రీకాకుళం నుంచి శంకర్ రెడ్డి , తులుగుప్రసాద్, లక్ష్మీనారాయణ, వాన అప్పల నాయుడు ,ఈశ్వరి , వెస్ట్ గోదారి నుంచి కె.శిరీష,నిమ్మ శ్రీను, అనంతపురం నుంచి బి. శ్రీధర్, వి.సంజీవ్ రెడ్డి, శశికుమార్ రామాంజనేయులు, చిత్తూరు జిల్లా నుండి జనార్ధన్, చెన్నకృష్ణ, బాలయ్య, బాబు, కడప నుంచి డాక్టర్ చినవేంకటసుబ్బయ్య, గుంటూరు నుండి పెదలక్ష్మయ్య, కృష్ణ జిల్లా నుంచి ఆదిమధ్యం కామేశ్వరీ క్రియాశీల సభ్యులుగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు.

## పొదిలి మున్సిపల్ కమిషనర్‌గా పి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)

పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా పి శ్రీనివాసులు నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, ఏఈ భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేంద్ర, ఇతర సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎంపిడిఓ దేవసేన కుమారి డాక్టర్ హరికృష్ణ**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 4)

అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో ఈ రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆర్ దేవసేనకుమారి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ హరికృష్ణ, మనోజ్‌లు గ్రామంలో పర్యటించి విష జ్వరాల బారిన పడిన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే విష జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు, ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల్లో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, నీటి నిల్వలు పెరిగి తద్వారా దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు సంక్రమించ టానికి ప్రధాన కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపి నేత కరిముల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దశలవారీగా డ్రైనేజ్ కాలువలను అభివృద్ధి చేస్తాం

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 4)

దశలవారీగా డ్రైనేజ్ కాలువలు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని ఐదవ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో డ్రైనేజీ కాలువల నిర్మాణం దశలవారీగా పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో డ్రైనేజ్ కాలువలో ఫిర్యాదు వస్తే సచివాలయం, మున్సిపల్ సిబ్బంది తక్షణమే పరిష్కరించే దిశగా పనిచేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీపుద్దీన్, స్థానిక నాయకులు బారాయి మామ్,కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల చెరువుల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టంబర్ 4)

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లు బాపట్ల జిల్లాలోని ముంపు గ్రామాల్లో పర్యటించారు. రేపల్లె మండలంలోని మైనేనివారిపాలెం,మొర్తడ ,చట్రగడ్డ గ్రామాల్లో ఉన్న రొయ్యల చెరువులను ఇరువురు మంత్రులు పరిశీలించారు. వరదలకు రొయ్యల చెరువులు ఎలా దెబ్బతిన్నాయో స్థానికంగా ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. జిల్లాలో వరదలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. తద్వారా నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టం సాయం అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ముంపుగ్రామాల్లో ఒకట్కెన బొబ్బరలంక వాసులు సుమార్ 50 కుటుంబాలు ఉంటున్న పునరావాస కేంద్రానికి వెళ్లి మంత్రులు పరిశీలించారు. వారికి అందుతున్న సహాయక చర్యలపై మంత్రులు ఇరువురు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క వరద బాధితునికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## సీఐని కలిసిన ప్రజా సంకల్ప వేదిక బృందం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)

గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ ను బుధవారం ప్రజా సంకల్ప వేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో సీఐ సురేష్‌ని మర్యాదపూర్వకంగా కలపడంతో పాటు ఆయనను శాలువా జ్ఞాపికతో సత్కరించి భారత రాజ్యాంగ ప్రతిని బహూకరించారు. గిద్దలూరు పట్టణంలోని సామాన్యుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిఐ సురేష్‌ను కోరారు. అందుకు సిఐ సురేష్ సానుకూలంగా స్పందించారు.